

ఓల్డ్ ఆర్సీపురంలో పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న ప్రొటెం మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి

రాయికోడ్ : నల్లంపల్లిలో బోనాలతో మహిళలు

మనూరు: దోసపల్లిలో బోనాల ఊరేగింపులో పాల్గొన్న మహిళలు



అమీన్‌పూర్ : ఉత్సవాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పాండురంగా రెడ్డి

అందోల్ : అక్సన్ పల్లిలో బోనాలలో పాల్గొన్న గ్రామస్తులు, నాయకులు

కోహీర్: బిలాల్‌పూర్ గ్రామంలో బోనాల ఊరేగింపు

ఊరూరా బోనాలు

- ఆకట్టుకున్న పోతరాజుల విన్యాసాలు - బోనమెత్తిన ఆడపడుచులు
- ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసి.. అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పణ
- ప్రత్యేక పూజలు చేసిన ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు

శివసత్తుల సందడి, పోతరాజుల విన్యాసాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో సంగారెడ్డి జిల్లాలో బోనాల జాతర ఆదివారం వైభవంగా జరిగింది. ఆయా గ్రామాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతోఆధ్యాత్మిక శోభ సంతరించుకున్నది. ఉత్సవాల్లో భాగంగా మహిళలు బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసి ప్రత్యేక పూజలు చేసి గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

- న్యూస్ నెట్‌వర్క్, సంగారెడ్డి జూలై 28

కోహీర్ : వెంకటాపూర్‌లో బోనాల ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

సంగారెడ్డి: బోనాలతో మహిళల ఊరేగింపు

సంగారెడ్డి: ఆలయంలో భక్తుల సందడి

సంగారెడ్డి : నైవేద్యం సమర్పిస్తున్న భక్తులు

జిన్నారం: బోనాలతో వెళ్తున్న మహిళలు

గుమ్మడిదల : బొంతపల్లిలో బోనం తీసుకొస్తున్న విశ్వకర్మ కులస్తులు

బొల్లారం : బోనాలతో వెళ్తున్న మహిళలు

సంగారెడ్డి: వేడుకల్లో పాల్గొన్న శ్రీధర్ మహేంద్ర

సంగారెడ్డి: అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

సంగారెడ్డి: క్యూలో నిల్చున్న భక్తులు

టీఎన్‌జీవో భవనంలో కంటి వైద్య శిబిరం

కోహీర్, జూలై 28 : జహీరాబాద్ పట్టణంలోని టీఎన్‌జీవో భవనంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కంటి వైద్య శిబిరం నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన మెడివిజన్ వైద్యులు 69 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అవసరమైన వారికి మందులు, కంటి అద్దాలను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షుడు గడ్డం జనార్దన్, మెడివిజన్ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

నూతన సీఐగా శివలింగం

కోహీర్, జూలై 28 : జహీరాబాద్ పట్టణ నూతన సీఐగా శివలింగం ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శాంతి భద్రతల నిర్వహణకు ప్రతిఒక్కరూ పోలీసులకు సహకరించాలని సీఐ కోరారు.

అలీఅబ్బాస్ జాతర ప్రారంభం

గుమ్మడిదల, జూలై 28 : మండలంలోని మంభాపూర్‌లో మూడు రోజుల పాటు నిర్వహించే బీపాత్మ సహిత అలీఅబ్బాస్ జాతర ఆదివారం ప్రారంభమైంది. సవారీకి ప్రత్యేకంగా నమాజులు చేశారు. సోమవారం సవారీ ఊరేగింపు నిర్వహించనున్నారు. ఈ జాతరకు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కానున్నారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డితో పాటు పలు పార్టీల నాయకులు హాజరు కానున్నట్లు జాతర నిర్వాహకులు తెలిపారు.

కాలుష్యాన్ని నివారించి గ్రామాలను కాపాడండి

జిన్నారం, జూలై 28 : కాలుష్యాన్ని నివారించి మా గ్రామాలను, ప్రజలను కాపాడాలని ప్రముఖ న్యాయవాది, పర్యావరణవేత్త దండే రమాకాంత్ ఆదివారం కోరారు. రాత్రి వేళ ప్రమాదకరమైన రసాయన వ్యర్థాలను జిల్లెల వాగు కాల్వలో నుంచి బయటకు వదిలారని తెలిపారు. వీటిపై పోలీసులు, పీసీబీ అధికారులకు ఆధారాలతో సహా ఫిర్యాదు చేశామన్నారు. వీటిపై నిఘా ఏర్పాటు చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

108లో ఉత్తమ సేవలకు అవార్డు

ఉత్తమ అవార్డును అందుకుంటున్న నీరుడి ప్రవీణ్

కల్వేర్, జూలై 28 : తెలంగాణ జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ 108 ఎమర్జెన్సీ రెస్పాన్స్ సర్వీస్‌లో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు అవార్డు అందజేసింది. ఉమ్మడి మెదక్ జిల్లాలో వివిధ సమయాల్లో పలు రకాల ప్రమాదాలు చోటు చేసుకున్న సమయంలో అత్యుత్తమైన సేవలు అందించినందుకు ఉత్తమ స్టార్ ఈఎంటీ అవార్డును ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జనార్దన్, ఈఎంఈ శాలి హుస్సేన్, ఇన్‌స్ట్రక్టర్ ప్రమోద్ చేతుల మీదుగా మెడికల్ టెక్నీషియన్ నీరుడి ప్రవీణ్ అందుకున్నారు. కల్వేర్ మండలం మీర్కాన్‌పేట్ గ్రామానికి చెందిన నీరుడి ప్రవీణ్ 108లో మెడికల్ టెక్నీషియన్‌గా ఏడాది నుంచి విధులు నిర్వహిస్తున్నాడు. ఏ సమయంలోనైనా పలు ప్రాంతాల్లో జరిగిన ప్రమాదాలకు గురైన క్షతగాత్రులకు 108లోనే ప్రథమ చికిత్స అందించి ప్రాణాపాయం నుంచి వారి విలువైన ప్రాణాలను కాపాడటంలో అత్యుత్తమ ప్రదర్శనను అధికారులు గుర్తించారు. అందుకు ప్రవీణ్‌కు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మెడికల్ టెక్నీషియన్ స్టార్ ఈఎంటీగా అవార్డును అందుకున్నారు. కార్యక్రమంలో ఈఎంటీ ప్రశాంత్ కుమార్, సంగమేశ్వర్, శంకర్‌నాయక్, రాజిరెడ్డి, జైపాల్‌నాయక్, ఇంతియాజ్, విజయ్, రఘురాం, అరుణ్, నర్సిగొండ, పైలెట్లు జగన్‌పటేల్, కృష్ణమూర్తిగౌడ్, సంతు, జగదీష్, షరీఫ్, నరేష్, తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

చైన్ స్నాచర్లను పట్టుకున్న పోలీసులకు అభినందనలు

అమీన్‌పూర్ జూలై 28 : ఈ నెల 24న ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న మహిళ మెడలో నుంచి బంగారు చైన్ లాక్కొని వెళ్లిన దొంగలను తక్కువ సమయంలో పట్టుకున్న సీఐ నాగరాజు, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ శేఖర్‌లను పటాన్‌చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బంగారు అభరణాలు వేసుకొని ఒంటరిగా వెళ్లే మహిళలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ ప్రాంతంలో కొంతకాలంగా కొందరు వ్యక్తులు నేర ప్రవృత్తిని ఎన్నుకొని ఈజీ మనీకి అలవాటు పడి చైన్ స్నాచింగ్ దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలిపారు. అందుకు అనుగుణంగానే పోలీసు వ్యవస్థ పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామన్నారు. పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ తక్కువ సమయంలోనే నేరస్తులను పట్టుకొని పోయిన బంగారాన్ని రికవరీలు చేస్తున్నారు. ఈ నెల 24న జరిగిన చైన్ స్నాచింగ్ దొంగలను పట్టుకొని బంగారంతో పాటు బైకును స్వాధీన పర్చుకొన్నామని తెలిపారు.

కేంద్రీయ విద్యాలయంలో విద్యా వారోత్సవాలు

విద్యాలయ ఆవరణలో మొక్క నాటుతున్న విద్యార్థులు

కంది, జూలై 28 : కంది మండలం ఎద్దుమైలారం (ఓడీఎఫ్) లోని కేంద్రీయ విశ్వ విద్యాలయంలో విద్యా వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. జాతీయ నూతన విద్యావిధానం (ఎన్ఈపీ-2020) ప్రవేశపెట్టి నాలుగేండ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ నెల 22 నుంచి 28వరకు విద్యాలయంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు చిత్రలేఖనం, పోషకాహారంపై అవగాహన, బోధన అభ్యాసన సామగ్రి ప్రదర్శన, మొక్కలు నాటడం, సైకిల్ ర్యాలీ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మాధురి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రజినీ మేడమే కావాలి..

కలెక్టర్ స్పందించాలని లింగంపల్లి పాఠశాల విద్యార్థుల విజ్ఞప్తి

మునిపల్లి, జూలై 28 : కావాలి... కావాలి రజినీ మేడం కావాలి అంటూ మండలంలోని లింగంపల్లిలోని గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు చేసిన ధర్నా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రెండు రోజుల క్రితం లింగంపల్లి గురుకుల పాఠశాల, కళాశాలలో తెలుగు టీచర్ రజినీ ఇటీవల బదిలీపై హైదరాబాద్‌లోని బొరబండ బాయ్స్ హాస్టల్‌కు వెళ్లారు. రజినీ టీచర్ బదిలీ అయినట్లు లింగంపల్లి గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆలస్యంగా తెలియడంతో హాస్టల్లోనే ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. రజినీ టీచర్‌ను డిప్యుటేషన్‌పై తిరిగి లింగంపల్లి గురుకుల పాఠశాలకు పంపించాలని, లేనిపక్షంలో ముంబయి జాతీయ రహదారిపై ధర్నా చేపట్టేందుకు వెనుకాడబోమన్నారు. లింగంపల్లి పాఠశాలలో చేపటిన ధర్నా కార్యక్రమాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సైతం తెలుసుకొని రజినీ టీచర్‌ను డిప్యుటేషన్‌పై లింగంపల్లి గురుకుల పాఠశాలకు పంపించాలని ఉన్నత అధికారులను కోరుతున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

సీఐటీయూలో బీఎంఎస్ నాయకుల చేరిక

బీఎంఎస్ సంఘం నాయకులను సీఐటీయూలోకి ఆహ్వానిస్తున్న మల్లేశం

సంగారెడ్డి, జూలై 28 : పట్టణంలోని కేవల్ కిషన్ భవన్‌లో ఆర్చ్ ఫార్మా పరిశ్రమకు చెందిన బీఎంఎస్ నాయకులు ఆదివారం సీఐటీయులో చేరారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బీరం మల్లేశం మాట్లాడుతూ.. పరిశ్రమల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు కేవలం మా యూనియన్‌తోనే పని జరుగుతుందని గుర్తించి సీఐటీయూలో చేరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు రాజయ్య, యూనియన్ కార్యదర్శి శ్రీరాములు, భరత్ భూషణ్, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ రోజాబాల్ రెడ్డి

బొల్లారం, జూలై 28 : మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన సమావేశానికి మున్సిపల్ చైర్పర్సన్ కోలన్ రోజాబాల్‌రెడ్డి హాజరయ్యారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో హెచ్ఎం మంగీలాల్, ఉపాధ్యాయులు ప్రతిభారాణి, వేణుబాబు, విశాలి, సత్యం, శ్రీనివాస్ రావు, లీలావతి, సుశీల, ప్రసన్న పాల్గొన్నారు.

సాహితీ సంస్థపై చర్యలు తీసుకోవాలి

సాహితీ శర్వాణీ ఎలైట్ సంస్థపై నిరసన దీక్షలు చేస్తున్న బాధితులు

అమీన్‌పూర్, జూలై 28 : సాహితీ శర్వాణీ ఎలైట్ పేరుతో అమీన్‌పూర్ మున్సిపల్ పదిధిలో సుమారు 1200 మందితో కోట్ల రూపాయలు వసూలు చేసి ఫ్లాట్లు కట్టిస్తామని చెప్పి మోసం చేశారని పలువురు బాదితులు ఏడాది కాలంగా నిరసన దీక్షలు కొనసాగిస్తున్నారు. నేటికీ ఈ దీక్షలు 365 రోజులు అయిన సందర్భంగా వారు మాట్లాడుతూ.. తాము నిరంతరం కష్టపడి కూడపెట్టుకున్న డబ్బులను తీసుకొని ఫ్లాట్లు ఇవ్వకుండా మోసం చేసిన సాహితీ శర్వాణీ సంస్థ యాజమాన్యంపై ప్రభుత్వం చర్యలు చేపట్టి నష్టపోయిన డబ్బులను ఇప్పించాలని డిమాండ్ చేశారు.

ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మాట్లాడుతున్న నగేశ్‌యాదవ్

కల్వేర్, జూలై 28 : రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని బీజేపీ అసెంబ్లీ కో కన్వీనర్ నగేశ్ యాదవ్ సూచించారు. ఆదివారం మండలంలోని మహాదేవుపల్లి సమీపంలోని వెంకటాద్రి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీజేపీ మండల కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కాంగ్రెస్ విఫలమైందని విమర్శించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అనిల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సతీశ్, సీనియర్ నాయకులు సంగమేశ్వర్‌రావు, శ్రావణ్‌కుమార్, నాయకులు సంతోశ్, పండరి, చంద్రశేఖర్, నర్సింహులు, కిష్టయ్య, విఠల్, రవితేజ, సాయిలు, నరేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

డోవూర్‌లో పసక పండగ

డోవూర్‌లోని ఆలయం వద్ద పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు

మనూరు, జూలై 28 : మండల పరిధిలోని డోవూర్‌లో ఆదివారం పసక పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది జూలైలో ఈ పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదని గ్రామస్తులు తెలిపారు. వర్షాలు బాగా కురిసి, పంటలు అధికంగా పండాలని పండుగ నిర్వహిస్తామని గ్రామస్తులు తెలిపారు.

పల్లెపాలన పడకేసింది. పంచాయతీ పాలకవర్గం పదవీ కాలం ముగియడంతో ప్రత్యేక అధికారులను నియమించింది. నాగల్‌గిద్ద మండలంలోని పలు గ్రామాల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. పారిశుధ్య పనులు చేపట్టకపోవడంతో మురుగు రోడ్లపై పారుతున్నది. దుర్వాసన వెదజల్లుతుండడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

- నాగల్‌గిద్ద, జూలై 28

గోందేగాం గ్రామంలో బురదమయమైన రోడ్డు

నాగల్‌గిద్దలో డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్త

హనుమాన్ ఆలయంలో ముగిసిన సప్తాహం

దిండి పల్లకీసేవను నిర్వహిస్తున్న భజన మండలి భక్తులు

కోహీర్, జూలై 28: జహీరాబాద్ పట్టణంలోని హనుమాన్ ఆలయంలో ఆషాఢ మాసంలో వారం రోజుల పాటు నిర్వహించిన సప్తాహ భజన లు ఆదివారంతో ముగిశాయి. కార్యక్రమంలో భాగం గా మాణిక్‌ప్రభు భజన మండలి, బసవేశ్వర, భవానీ మా త భజన మండలి సభ్యులతో ఏడు రోజుల పాటు ప్రత్యేక భజన కీర్తనలు చేపట్టారు. చివరిరోజు హనుమాన్ ఆలయం నుంచి గడిలోని వేంకటేశ్వర ఆలయం వరకు దిండి పల్లకీసేవను నిర్వహించారు. వేడుకల్లో భక్తులు పాల్గొన్నారు.

ఇస్నాపూర్‌లో మాజీ ప్రజాప్రతినిధులకు సన్మానం

ఇస్నాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్, ఎంపీటీసీలను సన్మానిస్తున్న ముస్లింలు

పటాన్‌చెరు, జూలై 28 : ఇస్నాపూర్‌లో మాజీ ప్రజాప్రతినిధులను ముస్లిం మైనార్టీలు సన్మానించారు. ఆదివారం మండల పరిధిలోని ఇస్నాపూర్‌లో మాజీ సర్పంచ్ బాలమణి, మాజీ ఎంపీటీసీ గడ్డం శ్రీశైలంలు బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాలకు హాజరైన ముస్లింలు బాలమణి, శ్రీశైలం దంపతులను సత్కరించారు. కార్యక్రమంలో ఎండీ నవాజ్, ఎండీ ఆజం, అబ్దుల్ సత్తార్, అబ్దుల్లా, నయీమ్, బషీర్, అబ్దుల్ గనీ, తన్వీర్, జాఫర్, తాహెర్ తదితరులు పాల్గొన్నారు.

సమాజ శ్రేయస్సులో కవుల పాత్ర కీలకం

వివిధ పుస్తకావిష్కరణలు చేస్తున్న సాహితీవేతలు, మెదక్ జిల్లా రచయిత సంఘం సభ్యులు

రామచంద్రాపురం, జూలై 28 : సమాజ శ్రేయస్సులో కవుల పాత్ర కీలకమని ప్రముఖ సాహితీవేత్త రుక్మాభట్ల కృష్ణమూర్తి అన్నారు. ఆదివారం ఆర్సీపురం డివిజన్‌లోని కాకతీయ నగర్‌లో మెదక్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో వివిధ పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. రుక్మాభట్ల కృష్ణమూర్తి అధ్యక్షతన మెరసం పద్యరత్నాలు, శ్రీలక్ష్మీ శతకం, శ్రీగురులీలామృతం, రాణిశంక రమ్మ, సుధీమణి శతకం పుస్తకాలను ఆవిష్కరించారు. అనంతరం సిరిసనగండ్ల వేంకటరమణాచార్యులు అధ్యక్షతన డాక్టర్ ఆచార్యవేణుకి 'ప్రవచన సుధాంశు' బిరుదు ప్రదానం చేశారు. మార్గం కృష్ణమూర్తి, దీపక్‌న్యాతి, అద్దంకి లక్ష్మీకి మెరసం పురస్కారాలను అందజేశారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు ఆచార్యపద్మశ్రీ, ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ శర్మ, ఉపాధ్యక్షుడు కాశీనాథ్, కోశాధికారి బస్వరాజు, రచయితలు అంజయ్య, భాస్కర్ శర్మ, వెంకటేశం, పెంటారెడ్డి తదితరులు పాల్గొన్నారు.